క్లుప్తంగా

ముగిసిన ప్రతిష్ఠాపన ఉత్సవాలు

జడ్చర్ల టౌన్: మండలంలోని మాటుబండతండా పంచాయతీ పరిధిలోని సాధుబాయితండాలో మూడురోజుల పాటు నిర్వహించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా దేవత పూజలు, ప్రతిష్ఠాంగ హోమాలు, గర్తిన్యాసాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం చేశారు.

27న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు



మహబూబ్‌నగర్ రూరల్: ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా సదస్సు ఈనెల 27న స్థానిక అంబేడ్కర్ కళాభవన్‌లో ఉంటుందని దక్షిణ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య, నాయకులు నరేష్, కృష్ణ, యాదయ్య, రాజు, రమేష్, నరసింహ, వెంటటసాయి, చిన్న పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అందజేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఈఎస్ఎస్–23 స్కీంలో భాగంగా అప్పటి టీఎస్ఎంఎఫ్‌సీ చైర్మన్ కోటా కింద నియోజకవర్గానికి 100 శాతం సబ్సిడీపై 250 కుట్టుమిషన్లు మంజూరయ్యాయని లబ్ధిదారులకు అందజేయాలని నాయకులు అన్నారు. ఈ మేరకు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర కార్యదర్శి మిర్జా ఖుద్దూస్‌బేగ్ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

10న క్విజ్ పోటీలు

జడ్చర్ల: కోడ్గల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఈనెల 10న నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆ రోజు ఉదయం 10 గంటల లోపు హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి డీఈఓ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

గంగాపురంలో వేలం పాటలు

జడ్చర్ల టౌన్: గంగాపురం లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలకు వేలం నిర్వహించారు. కొబ్బరికాయల వేలాన్ని రూ.5.77 లక్షలకు గంగాపురంకు చెందిన ఈ.యాదయ్య దక్కించుకున్నారు. అదేవిధంగా కొబ్బరి చిప్పల వేలాన్ని రూ.2.11 లక్షలకు అల్లీపూర్‌కు చెందిన పెద్ద అంజన్న దక్కించుకున్నారు. అయితే ప్రధానమైన తలనీలాలు, ప్రసాదం విక్రయాల టెండరుకు ఎవరు ముందుకు రాకపోవటంతో వాయిదా పడినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తి తెలియజేశారు. వేలంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం

అడ్డాకుల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న నర్ర శ్రీనివాస్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డీటీగా స్వప్నను కేటాయించారు. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెను, బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌ను సత్కరించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



అడ్డాకుల: మూసాపేట మండలం నిజాలాపూర్ గ్రామంలో సగర సంఘం 2024 క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక అంజనేయస్వామి దేవాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్, మాజీ సర్పంచ్ నారాయణ, సగరులు రాంచందర్, భీమయ్యసాగర్, శాఖాపూర్ శ్రీను, పల్లె జగన్, బుచ్చయ్య ఉన్నారు.

ఘనంగా దీపోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: హజ్రత్ అబ్దుల్ ఖాదర్‌షా రహెమతుల్లా అలై 85వ ఉర్సు వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దీపాలు వెలిగించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ జమీర్‌ఖాద్రి పాల్గొన్నారు.

నేడు డైరీ ఆవిష్కరణ

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పవర్ మెన్ డైరీ ఆవిష్కరణ మంగళవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, పాండు నాయక్, నాయకుడు విజయ్‌కుమార్ ముదిరాజ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ మల్లురవి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం బండమీదిపల్లిలో మహబూబ్‌నగర్ రూరల్ మండలం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సెస్సీ నుంచి విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన ఉండాలని, ఏ రంగంలో వెళ్తే మంచి భవిష్యత్తు ఉంటుందనే అంశంపై స్పష్టత ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివిన ఏ విద్యార్థి అయినా మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. డీఈఓ రవీందర్ మాట్లాడుతూ ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాలను ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ బాలుయాదవ్, హెచ్ఎంలు కృష్ణయ్య, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: విద్యార్థులు జీవితంలో ఏం కావాలని కోరుకుంటారో ఆ లక్ష్యం నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని సైకాలజిస్ట్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు 280 మందికి నిర్వహించిన ప్రేరణ తరగతుల్లో ఆయన పాల్గొని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. మానవ మేధస్సు చాలా గొప్పదని, నెగెటివ్ థింకింగ్ వదిలేయాలన్నారు. హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు గోవింద్‌నాయక్, అబ్దుల్ అలీం, విష్ణువర్ధన్‌రెడ్డి, అరుణ, ఇబ్రహీం, జంగయ్య, శివకుమార్, మల్లస్వామి, జియాఉద్దీన్, ఆంజనేయులు, రషీద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్/మహబూబ్‌నగర్ రూరల్: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో టీఎస్ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ–ఎస్‌డబ్ల్యూయూ రీజియన్ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఉచితబస్సు ఆర్టీసీ గౌరవాన్ని, ప్రతిష్టను పెంచుతుందన్నారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, ఒక్క ఇంచు భూమి అయినా ఆక్రమణకు గురైతే ఒప్పుకునేదిలేదన్నారు. ఉద్యోగులు వారి అవసరాలకు దాచుకున్న సొమ్మును కాజేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. ఎమ్మెల్యేను యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, అసెంబ్లీ కోఆర్డినేటర్ బెక్కరి మధుసూదన్‌రెడ్డి, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, సీజే బెనహర్, సురేందర్‌రెడ్డి, అమరేందర్‌రాజు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమూద్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, డి.గోపాల్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

రూరల్ మండలానికి సంబంధించి 50 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌లను స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. రూరల్ తహసీల్దార్ సుందర్‌రాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రీ, మల్లు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై ఆశలు

- మహాలక్ష్మి, సిలిండర్, విద్యుత్‌లకు ప్రాధాన్యత ఇచ్చిన దరఖాస్తుదారులు
- కొనసాగుతున్న డేటా ఎంట్రీ



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమంలో మండల పరిధిలో భారీ ఎత్తున్న దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తులు అందజేసిన వారు పథకాలపై గంపెడాశలు పెట్టుకుంటున్నారు. కాగా 8 రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 26 గ్రామపంచాయతీల పరిధిలో అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. అభయహస్తం కోసం 14,572 వచ్చాయి. ప్రజాపాలనలో ఇతర సమస్యలు, సదుపాయాల కోసం 4,349 ఇతర దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు తదితర వాటి కోసం ఆశావహులు పెద్దమొత్తంలో దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని మణికొండ, గాజులపేట, ధర్మాపూర్, కోడూర్, దివిటిపల్లి, పోతన్‌పల్లి గ్రామాల్లో అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి.

మూడు పథకాలకే ఎక్కువ...

వచ్చిన దరఖాస్తులలో అత్యధికంగా మూడు రకాల సంక్షేమ పథకాలకే చాలామంది మొగ్గు చూపారు. వాటిలో మహాలక్ష్మి పథకం. దీనిలో ప్రతినెల రూ. 2500 ఆర్థిక సహాయం, రూ. 500లకు గ్యాస్ సిలిండర్‌కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గృహ జ్యోతికి ప్రాధాన్యం ఇచ్చారు. దీనిలో కుటుంబానికి ప్రతినెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు దరఖాస్తులో ఎక్కువ మంది కోరారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఇచ్చారు. వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నారు.

మొదలైన డేటా ఎంట్రీ...

మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ ఆదివారం మొదలైంది. 20 కంప్యూటర్లను ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లతో డేటాను ఎంట్రీ చేయిస్తున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తులోని వివరాలను సంబంధిత ఆపరేటర్ లాగిన్‌లో నమోదు చేస్తున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతి, ఎంపీఓ నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమం సాగుతోంది.

పథకాలు అందేలా చర్యలు..



ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్ నంబర్లను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేసేలా చర్యలు ఆపరేటర్లకు సూచనలు ఇచ్చాం. దరఖాస్తులు ఎవరు నమోదు చేశారో వివరాలు తీసుకుంటున్నాం. ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తయ్యాక డేటా ఆధారంగా పథకాలు అందుతాయి.

– నరేందర్‌రెడ్డి, ఎంపీఓ, మహబూబ్‌నగర్ రూరల్

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత: కేసు నమోదు



చిన్నచింతకుంట: సీతారాంపేట సమీపంలోని మన్నెవు వాగు నుంచి గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి, యుగేందర్‌రెడ్డి సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించామని వివరించారు.

12సెల్‌ఫోన్‌లు బాధితులకు అప్పగింత



మహబూబ్‌నగర్ క్రైం: దొంగతనంతో పాటు వివిధ సందర్భాల్లో తప్పిపోయిన సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించడం జరిగిందని వన్‌టౌన్ సీఐ పైదులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్, మార్కెట్ ఏరియాలలో ఇటీవల దొంగతనం, మిస్ అయిన 12సెల్‌ఫోన్‌లను గుర్తించి సోమవారం బాధితులకు వన్‌టౌన్ స్టేషన్‌లో అప్పగించారు. కూరగాలయ మార్కెట్‌లోకి వచ్చే ప్రజలు సెల్‌ఫోన్‌లను చాలా జాగ్రత్తగా పెట్టుకోవాలని, గుర్తు తెలియని వ్యక్తులకు సెల్‌ఫోన్‌లు ఇవ్వరాదన్నారు. దీంతో పాటు ఎవరికి కూడా ఓటీపీ నెంబర్ చెప్పరాదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శేఖర్, పవన్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవాబ్‌పేటకు ఎస్ఐని కేటాయించాలి

పాలమూరు: రెండు నెలలుగా ఖాళీగా ఉన్న నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్థానానికి కొత్త పోస్టింగ్ ఇవ్వాలని హైకోర్టు న్యాయవాది గోపాల్ యాదవ్ డీజీపీ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందించారు. అవినీతి ఆరోపణలపై అప్పటి ఎస్ఐ పురుషోత్తంని ఏసీబీ అదుపులోకి తీసుకున్న తర్వాత అప్పటి నుంచి నవాబ్‌పేట ఎస్ఐగా ఎవరిని నియమించ లేదు. ఆ సమయంలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, అక్కడ ఉన్న ఏఎస్ఐకి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసి చాలా రోజులు అవుతున్నా కొత్త వారికి పోస్టింగ్ ఇవ్వకపోవడం ఆశ్చర్యం కల్గిస్తోంది. దీనిపై పోలీస్ శాఖ ఉన్నత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పెండింగ్ బిల్లులు వచ్చేలా చర్యలు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవినాయక్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ శాఖల్లో అధికారులకు నడిచే అద్దె వాహనాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ రవి నాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఏ ప్రభుత్వ శాఖల్లో ఎన్ని వాహనాలు ఉన్నాయో వివరాలు ఇవ్వాలని సూచించారు. సొంత వాహనాలకు సంబంధించి వారే వారి వివరాలను సైతం తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీఓ యాదయ్య, జెడ్పీ సీఈఓ జ్యోతి, యూనియన్ నాయకులు ఆంజనేయులుగౌడ్, దస్తగిరి, విజయ్‌కుమార్, నిరంజన్, సుదాకర్‌రెడ్డి, తరుణ్, శ్రీశైలంనాయక్ పాల్గొన్నారు.

అప్పుల తెలంగాణగా మార్చారు



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

గండీడ్: ధనిక తెలంగాణను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని, దీంతో ఎంతోమంది అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు, సర్పంచ్‌లకు బిల్లులు అందక అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జంగంరెడ్డిపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాగా బిల్లులు ఇప్పించాలని సర్పంచ్‌లు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఆయన సానుకూలంగా స్పందించి కలెక్టర్లతో మాట్లాడతానని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్ హన్మంతు, ఎంపీడీఓ శంకర్‌నాయక్, తహసీల్దార్ నాగలక్ష్మి, ఏఈ రాబర్ట్, ఎంపీటీసీ బాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కేఎం నారాయణ పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్టివల్‌కు డిగ్రీ విద్యార్థులు



సైన్స్ ఫెస్టివల్‌కు హాజరైన విద్యార్థులు

జడ్చర్ల టౌన్: వైజ్ఞానిక యాత్రలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల టీఎస్‌కేసీ, ఫిజికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో షాద్‌నగర్ సమీపంలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్‌సెంటర్‌లో జరుగుతున్న సైన్స్ ఫెస్టివల్‌కు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డా. అప్పియాచిన్నమ్మ తెలియజేశారు. సెంటర్‌లో ఇస్రో శాటిలైట్స్ పనిచేసే విధానం తదితర అంశాలను అక్కడి అధికారులు విద్యార్థులకు వివరించారని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్, డా.మంజుల, డా.రమాదేవి, టీఎస్‌కేసీ మార్గదర్శకులు ప్రతాప్ పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు శాంతికి సోపానాలు



సమావేశంలో ప్రసంగిస్తున్న పాస్టర్ రవికుమార్

స్టేషన్ మహబూబ్‌నగర్: యేసు క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపాలని ఉప్పల్ చిలుకనగర్ కింగ్ జీసస్ చర్చ్ రెవరెండ్ పాస్టర్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రం సద్దల్‌గుండ్‌లోని రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దైవసేవకుల ఉమ్మడి జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ రవికుమార్ క్రీస్తు సందేశం ఇచ్చారు. ఉమ్మడి జిల్లా నుంచి 85 మంది పాస్టర్లు పాల్గొన్నారు. పాస్టర్లు విజయభాస్కర్, పీఏ దేవదాస్, కేటీ.బెంజిమెన్, రెవరెండ్ ప్రసాద్, జాన్ విక్టర్, శ్యామ్, జేకబ్, కొండన్న, యోహాన్, పాస్టర్ దాసరి శామ్యేల్, రాబర్ట్‌వెస్లీ, ఆర్.జాన్ తదితరులు ఉన్నారు.

మోదీ పాలనలోనే దేశ అభివృద్ధి



చెన్నరెడ్డిపల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నవాబుపేట: ప్రధాని మోదీ పాలనలోనే దేశం అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారీ తెలిపారు. సోమవారం చెన్నరెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను సూచించే నూతన సంవత్సర క్యాలెండర్లను అవిష్కరించారు. బీజేపీ నాయకులు శ్రీనువాస్, రాజు, భీమయ్య తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి..

మిడ్జిల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజునాయక్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని వాడ్యాల్, వల్లభ్‌రావుపల్లి గ్రామాల్లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారిణి శారద, వివిధ శాఖల అధికారులు బీజేపీ నాయకులు రాజేశ్వర్, తిరుపతి పాల్గొన్నారు.

బాలానగర్: బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ సోమవారం చెన్నంగుల గడ్డ తండాలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు.

ఇంటింటికి చేరుతున్న రామయ్య అక్షతలు



చిన్నచింతకుంటలో..



మీనుగోనిపల్లిలో అక్షతలను ఊరేగింపు

చిన్నచింతకుంట: మండల కేంద్రంలో సోమవారం అయోధ్య రాముని అక్షతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ మోహన్‌గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, గ్రామస్తులు ఎస్ వెంకటేష్, వజీర్‌బాబు, యాకూబ్, పార్ల వెంకటేష్, మంగ శ్రీను, గుబ్బ శ్రీను, గుల్లకుంట నర్సింహ, రవి పాల్గొన్నారు.

భూత్పూర్: మున్సిపాలిటీలోని 9వ వార్డులో పంపిణీ నిర్వహించారు. శ్రీఆంజనేయ భజన మండలి, వీహెచ్‌పీ మహిళా మండలి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు. సంకీర్తనల ఆలాపన చేస్తూ కార్యక్రమం కొనసాగించారు. వెంకటయ్య గౌడ్, పరుశరాం, ధనుంజయ్ యాదవ్, శ్రీను, నాగరాజు, శ్రీలత, లక్ష్మమ్మ, రామేశ్వరమ్మ, పుష్పమ్మ, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీనివాసులు, రమేష్, వెంకటయ్య, సత్యనారాయణ, అరవింద్, యాదగిరి, మల్లేష్, పాల్గొన్నారు.

దేవరకద్ర: మీనుగోనిపల్లిలో అక్షతలకు గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, కళాబృందం కోలాట ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం అంతా కాషాయ జెండా రెపరెపలాడింది.

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో సోమవారం అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న అక్షతలకు పూజలు నిర్వహించారు.



భూత్పూర్‌లో..



మూసాపేటలో..



మిడ్జిల్‌లో అక్షతల పంపిణీ